# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 198 | పేజీలు : 08 | బుధవారం | 29-07-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## నేర చరిత్ర లేని వారిపై...
# చర్యలు వద్దు..



- విద్యార్థుల ఆందోళనలపై సిట్ కు దిశానిర్దేశం
- అదుపులో ఉన్న మైనర్లను విడుదల చేయాలని ఆదేశం
- ఎలక్ట్రానిక్ ఆధారాలు భద్రపరచాలని సూచన
- కేంద్రం, ఏడు రాష్ట్రాలకు నోటీసులు
- కేసు విచారణ వచ్చే వారానికి వాయిదా

హైదరాబాద్ పల్స్,డెస్క్

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల ఆందోళనల సందర్భంగా పోలీసుల బలప్రయోగం, పోలీసులపై జరిగిన దాడులపై స్వతంత్ర దర్యాప్తు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అలాగే నేర చరిత్ర లేని విద్యార్థి నిరసనకారులపై తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి

## ఆదేశాలను సమీక్షిస్తాం

- హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు..ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ



హైదరాబాద్ పల్స్,డెస్క్

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను

### శివరాజ్ సింగ్ చౌహాన్ తో
## రేవంత్ రెడ్డి భేటీ..

1.56 లక్షల ఇళ్లను కేటాయించాలని విన్నపం

గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ రంగం నిర్లక్ష్యానికి గురైందని ఎల కేంద్ర మంత్రికి తెలిపిన రేవంత్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చాలని విన్నపం

గ్రామీణ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలన్న సీఎం

హైదరాబాద్ పల్స్,డెస్క్

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా



### తెలంగాణ టీవీ అవార్డులకు
# పీవీ పేరు?..

మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

- తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు
- అవార్డులకు పీవీ పేరు పరిశీలన
- సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం
- లోగో, కేటగిరీలపై సమీక్ష
- పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు
- బుల్లితెర వర్గాల్లో హర్షం



### తెలంగాణలో ఏర్పడేది
## డబుల్ ఇంజిన్ సర్కారే

- తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు
- చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి
- సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య



హైదరాబాద్ పల్స్,డెస్క్

తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని

### నారా లోకేశ్ వెంటనే
## రాజీనామా చేయాలి

- మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి: రోజా
- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న రోజా
- 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని ఆరోపణ
- లోకేశ్ రాజీనామా చేసేంత వరకు పోరాటం ఆగదని వ్యాఖ్య



హైదరాబాద్ పల్స్,డెస్క్

డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో రోజా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తూ దీనిని

### పరీక్షల సంస్కరణ బిల్లుకు
## మద్దతు ఇస్తాం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం



### జపాన్‌ను వణికించిన
## భారీ భూకంపం..

సునామీ హెచ్చరిక జారీ

- జపాన్‌లోని కుమమోటోలో 7.1 తీవ్రతతో భారీ భూకంపం
- క్యుషు ద్వీపంలోని కుమమోటో సమీపంలో భూకంప కేంద్రం
- తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరిక



## అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్...

- దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్...
- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం
- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా, ఇతర దిగ్గజ సంస్థల ఒప్పందం
- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు
- ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు
- అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



హైదరాబాద్ పల్స్,డెస్క్

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అంతర్జాతీయ ఫార్మా, బయోటెక్ దిగ్గజ సంస్థలైన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థలతో

### క్షమాపణలు
## స్వాగతిస్తున్నాం

బీఆర్ఎస్ పాలనపై కవిత క్షమాపణలు స్వాగతిస్తున్నాం: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ పల్స్,డెస్క్

బీఆర్ఎస్ పాలనపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణలు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత పాలకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కవితకు ఆయన

# ఆదేశాలను సమీక్షిస్తాం

మొదటి పేజీ రువాయి

సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు."బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి

మొదటి పేజీ రువాయి

'దగా డీఎస్సీ'గా మార్చేసిందని ఆమె ఆరోపించారు.జీవో 420 జారీ చేసి అర్హత లేని దాదాపు 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని, పరీక్షల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగాయని రోజా విమర్శించారు. డీఎస్సీ స్కామ్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేశ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లోకేశ్ దిగిపోయే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు.రూ. 7 వేల కోట్ల బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని రోజా ధ్వజమెత్తారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం కేవలం తమ అనుకూల ప్రచార పత్రికలను కాపాడుకోవడంలో మునిగి తేలుతోందే తప్ప... మహిళల రక్షణను, నిరుద్యోగుల భవిష్యత్తును పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు

# నేర చరిత్ర లేని వారిపై చర్యలు వద్దు..

మొదటి పేజీ రువాయి

బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. పిటిషనర్ల ఆరోపణలు ప్రాథమికంగా స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు అవసరాన్ని సూచిస్తున్నాయని పేర్కొంది. ఈ అంశంపై కేంద్రంతో పాటు అసోం, బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.ఆందోళనల సందర్భంగా అదుపులోకి తీసుకున్న మైనర్లను వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేవలం నిరసనల్లో పాల్గొన్నారనే కారణంతో అరెస్టు చేసిన లేదా అదుపులో ఉంచిన విద్యార్థులకు నేర చరిత్ర లేకపోతే వారిని కూడా విడుదల చేయాలని స్పష్టం చేసింది. అయితే క్రిమినల్ నేపథ్యం ఉన్న వారికి ఈ రక్షణ వర్తించదని పేర్కొంది.ఆందోళనలకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, డ్రోన్ వీడియోలు, బాడీ కెమెరా రికార్డింగులు, వైర్‌లెస్ కమ్యూనికేషన్ వివరాలు, పీసీఆర్ లాగ్‌లు సహా అన్ని ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచాలని ధర్మాసనం ఆదేశించింది. విద్యార్థుల వ్యక్తిగత సమాచారం, డిజిటల్ డేటాను కూడా భద్రపరచాలని, అయితే ప్రస్తుతానికి వాటిని బహిర్గతం చేయవద్దని స్పష్టం చేసింది.పోలీసు సిబ్బందిపై జరిగిన దాడులపైనా సమగ్ర దర్యాప్తు అవసరమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. సుమారు 250 మంది పోలీసులకు కూడా గాయాలయ్యాయని తెలిపారు. నిరసనల్లో సంఘవిద్రోహ శక్తులు చొరబడి ఉండే అవకాశం ఉందని, నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది

# తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

మొదటి పేజీ రువాయి

పేర్కొన్నారు.సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు

# తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు?..

మొదటి పేజీ రువాయి

తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు.తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ..

మొదటి పేజీ రువాయి

సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలక గ్రామీణాభివృద్ధి అంశాలు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గ్రామీణ గృహనిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు. ఈసారి నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు 'ప్రధాని ఆవాస్ యోజన - గ్రామీణ్' 2.0 కింద తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కోరారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చి, దానిద్వారా లబ్ధిదారులకు 90 రోజుల పాటు పని కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల వల్ల దెబ్బతింటున్న గ్రామీణ కుటుంబాలను, రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం పరిధిని విస్తరించాలని రేవంత్ రెడ్డి కోరారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల పెంపకం, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపక షెడ్ల నిర్మాణాలతో పాటు భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను ఈ పథకం కింద అనుమతించాలని కోరారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ భూముల పునరుద్ధరణ పనులను కూడా ఇందులో చేర్చి, రైతాంగానికి, గ్రామీణ ఉపాధి రంగానికి కేంద్రం తగిన సహాయసహకారాలు అందించాలని విన్నవించారు.

# జపాన్‌ను వణికించిన భారీ భూకంపం..

మొదటి పేజీ రువాయి

జపాన్‌లోని దక్షిణ ప్రాంతాన్ని మంగళవారం మధ్యాహ్నం భారీ భూకంపం వణికించింది. క్యూషు ద్వీపంలోని కుమమోటో ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో ఈ భూకంపం సంభవించింది. దీంతో జపాన్ వాతావరణ సంస్థ వెంటనే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది.స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. కుమమోటో నగర సమీప ప్రాంతం కేంద్రంగా, భూమికి 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు నమోదయ్యాయి. అరియాకే, యత్సుషిరో సముద్ర తీరాల్లో సుమారు ఒక మీటర్ ఎత్తున అలలు ఎగిసిపడే ముప్పు ఉందని, ప్రజలందరూ తీరానికి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు హెచ్చరించారు.భూకంపం కారణంగా కుమమోటో ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. భద్రతా కారణాల దృష్ట్యా బుల్లెట్ రైళ్లతో సహా అన్ని రైలు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేశారు. క్యూషు ద్వీపంలోని కుమమోటో, నాగసాకి, కగోషిమా, ఫుకుయోకా, సాగా, ఒయిటా, మియాజాకి ప్రాంతాల్లో జపాన్ ప్రభుత్వం తదుపరి అత్యవసర భూకంప హెచ్చరికలను జారీ చేసింది.జపాన్‌లో ప్రతి ఏటా వందలాది భూకంపాలు సంభవిస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా సంభవించే భూకంపాలలో దాదాపు 18 శాతం జపాన్‌లోనే నమోదవుతుంటాయి. వీటిలో అత్యధిక శాతం స్వల్ప తీవ్రత కలిగినవే అయినప్పటికీ, కొన్నిసార్లు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. 2011లో రిక్టర్ స్కేలుపై 9.0 తీవ్రతతో సంభవించిన వినాశకర భూకంప వల్ల సుమారు 18,500 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న జపాన్ ఉత్తర ప్రాంతంలో 7.7 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే.

# అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్...

మొదటి పేజీ రువాయి

రాష్ట్ర ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకాలజీ విధానాన్ని ప్రారంభించనున్నారు.ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రాజెనెకా ఇండియా, అమరావతిలో 'ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ సేవలను అందిస్తారు. దీనివల్ల కేన్సర్ చికిత్సలో కచ్చితమైన, వేగవంతమైన ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుంది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తీసుకురావడమే ఈ ఒప్పందం లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో క్వాంటం స్థాయి పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ ఒప్పందంతో ఏపీ ఆరోగ్య, పరిశోధన రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# క్షమాపణలు స్వాగతిస్తున్నాం

మొదటి పేజీ రువాయి

స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాడారు. బీఆర్ఎస్ నేతలు డబుల్ 420 అని అభివర్ణించారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే ఆయన మర్యాదకు ఇబ్బంది రానివ్వమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైడ్రా మంచిదని సాధారణ ప్రజలు చెబుతున్నారని తెలిపారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు ర్యాలీ తీస్తున్నారని చెప్పారు. అయితే హైడ్రా విషయంలో హైకోర్టు తీర్పును గౌరవిస్తామని స్పష్టం చేశారు.తాము చెప్పాల్సింది కోర్టుకు చెబుతామని అన్నారు. రాజకీయం కోసమే హైడ్రాకు వ్యతిరేకమైన పిటిషన్లు వేస్తున్నారని ఆరోపించారు. హైడ్రాకి వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. కోర్టు పూర్తి తీర్పు ఇంకా రాలేదని గుర్తు చేశారు. మీడియాలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని తీసుకెళ్తోందంటూ బీఆర్ఎస్ పార్టీపై మంత్రి శ్రీధర్ బాబు నిప్పులు చెరిగ

# పరీక్షల సంస్కరణ బిల్లుకు మద్దతు ఇస్తాం

మొదటి పేజీ రువాయి

చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం, పారదర్శకత, దీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు.డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు ప్రభుత్వం ప్రత్యేక బిల్లు తీసుకు రాలేదని వివరించారు. అందుకు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ఉదాహరణ అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లోక్‌సభ స్థానాలు పెంచాలని చట్టంలో ఉన్నప్పటికీ, 12 ఏళ్లుగా అవి అమలు కాలేదన్నారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్నే అమలు చేయని ప్రభుత్వం.. కొత్త హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని సందేహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాల్సి ఉంటుందని పేర్కొన్నారు.1971 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్‌ను నిలిపివేసి, ఆ తర్వాత వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఆ గడువును పొడిగించిందని వివరించారు. ఈ కాలంలో దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని.. కానీ ఉత్తర భారతంలోని రాష్ట్రాల్లో జనాభా అధికంగా పెరిగిందని సోదాహరణగా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు.



# శ్రీ రంగనాయక స్వామి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, తెలంగాణ బ్యూరో :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచలోని శ్రీ రంగనాయక స్వామి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో తెలంగాణ ఆషాఢ మాస పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపై అలంకరించిన బోనాలను ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, మంగళహారతుల నడుమ ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందుతూ కళాశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యాభివృద్ధి, అందరి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పబ్బా పరమేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం, వాటి పట్ల గౌరవాన్ని




పెంపొందించడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎల్లమ్మ బోనాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే యువత చదువుతో పాటు మన ఆచారాలు, సంప్రదాయాలను పరిరక్షించే బాధ్యతను గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు నిర్వహించిన బోనాల



ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఫార్మసీ విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణతో బోనాల వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# మిషన్ భగీరథ అవుట్‌సోర్సింగ్ లైన్‌మెన్‌ల న్యాయమైన డిమాండ్లు.. జిల్లా యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిపై ఆవేదన

**హైదరాబాద్ పల్స్, జూలై 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లాలో మిషన్ భగీరథలో ఒక ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ విధుల స్వభావాన్ని పరిశీలించి తాము లైన్‌మెన్‌లమేనని పాలేరు - వరంగల్ సెగ్మెంట్ ఇన్‌చార్జి లింగస్వామి స్వయంగా అంగీకరించారని, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజుకు 700 చొప్పున నెలకు 21,000 వేతనం వర్తిస్తుందని ఏజెన్సీ అధికారులు తెలిపారని ఉద్యోగులు పేర్కొన్నారు. అయితే ఆ వేతనం నుండి కంపెనీ వాటా పేరుతో 2,900, వైద్య బీమా 750, ఉద్యోగుల భవిష్య నిధి 1,400, గ్రూపు జీవిత బీమా 400, వృత్తి పన్ను ?250, ఇతర నిధి 1,575, భద్రతా డిపాజిట్ 525, ఆదాయపు పన్ను 425 చొప్పున మొత్తం ?8,225 వివిధ పేర్లతో మినహాయిస్తున్నట్లు చూపిస్తున్నారని తెలిపారు. ఈ లెక్కల ప్రకారం తమకు 12,775 వేతనం అందాల్సి ఉండగా, వాస్తవానికి ప్రతి నెల కేవలం 10,080 మాత్రమే చెల్లిస్తున్నారని, మిగిలిన వేతనం ఏమైందనే విషయంపై ఇప్పటివరకు స్పష్టమైన వివరణ ఇవ్వడం లేదని ఆరోపించారు. పై మినహాయింపులలో ఉద్యోగుల భవిష్య నిధి మినహా మిగిలిన చాలా అంశాలకు సంబంధించిన ఎటువంటి ప్రయోజనం తమకు అందడం లేదని, ఉద్యోగ నియామక పత్రం, ఉద్యోగ గుర్తింపు కార్డు, నెలవారీ వేతన వివరాల పత్రాలు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఇన్‌చార్జి లింగస్వామిని ప్రశ్నించినందుకు జిల్లా ప్రధాన కార్యదర్శిని వ్యక్తిగతంగా విధుల పరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, చాలీచాలని జీతాలు ఇస్తూ పని భారాన్ని మాత్రం అధికంగా మోపుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై వివరణ కోరేందుకు పలుమార్లు మిషన్ భగీరథ జిల్లా అధికారిని సంప్రదించగా, తమ సమస్యలకు శాఖకు సంబంధం లేదని, ఏజెన్సీతోనే మాట్లాడుకోవాలని సమాధానం ఇవ్వడం తీవ్ర విచారకరమని ఉద్యోగులు తెలిపారు. డిజిటల్ పరిపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా కూడా తమ సమస్యలను నాలుగు నుంచి ఐదు సార్లు వినతిపత్రాల ద్వారా అదనపు కలెక్టర్‌కు సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అదేవిధంగా సోమవారం, జూలై 6న ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రానికి కూడా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని పేర్కొన్నారు. శుక్రవారం, జూలై 24న జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించినప్పటికీ, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థాయిలో కూడా ఎలాంటి స్పందన లేకపోవడం తమను తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలిపారు. కావున తమ సమస్యలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, బకాయి వేతనాలను విడుదల చేయాలని, ఉద్యోగ నియామక పత్రాలు, గుర్తింపు కార్డులు, నెలవారీ వేతన వివరాల పత్రాలు అందజేసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని జిల్లా యంత్రాంగం మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యోగులు వినయపూర్వకంగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చింతకాయల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శానం ఉపేందర్, సహాయ కార్యదర్శి షేక్ సైదులు పాల్గొన్నారు.



# భూమిపై 'కృత్రిమ సూర్యుడి' సృష్టికి మరో భారీ అడుగు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28 :**
భూమిపై కృత్రిమ సూర్యుడిని సృష్టించే దిశగా చైనా ఓ ఓ అడుగు ముందుకేసింది. న్యూక్లియర్ ఫ్యూజన్(అణు సంలీనం) ద్వారా స్వచ్ఛమైన, అపరిమితమైన శక్తిని ఉత్పత్తి చేసేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద సూపర్ కండక్టింగ్ ఫ్యూజన్ అయస్కాంతాన్ని విజయవంతంగా నిర్మించి పరీక్షించింది. 2030 నాటికి ఫ్యూజన్ శక్తి ద్వారా విద్యుత్తును ఉత్పత్రి చేయాలన్న చైనా ప్రతిష్టాత్మక ప్రణాళికలో ఈ విజయం ఓ కీలక మైలురాయిగా నిలిచింది. దీనితో కార్బన్ రహిత ఇంధనానికి అతిపెద్ద వనరును సాధించే ప్రయత్నంలో చైనా అగ్రగామి దేశాల సరసన చేరింది. ఈ సూపర్ కండక్టింగ్ అయస్కాంతాన్ని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్మా ఫిజిక్స్ అభివృద్ధి చేసింది. ఇది 21 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పు గల ఒక భారీ 'ఐ' ఆకారపు నిర్మాణం. ఈ బృహత్ నిర్మాణం బరువు 582 టన్నులు.

**కృత్రిమ సూర్యుడు అంటే ఏమిటి?**

కృత్రిమ సూర్యుడు అనేది ఓ న్యూక్లియర్ ఫ్యూజన్ రియాక్టర్. ఇది సూర్యునిలో అపారమైన శక్తిని ఉత్పత్తి చేసే ప్రక్రియనే పునఃసృష్టిస్తుంది. ఇది 100 మిలియన్ డిగ్రీల సెల్సియస్‌కు మించిన ఉష్ణోగ్రతల వద్ద హైడ్రోజన్ అణువులను సంలీనం చేస్తుంది. ఈ ప్రక్రియ కార్బన్ డయాక్సైడ్‌ను ఉత్పత్తి చేయకుండానే అపారమైన శక్తిని విడుదల చేస్తుంది. భవిష్యత్తులో ఈ సాంకేతికత అపరిమితమైన శక్తికి మూలంగా నిరూపించబడుతుందని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.లిభారీ అయస్కాంతంతో పాటు చైనా





పరిశోధకులు:లి అధిక-ఉష్ణోగ్రత సూపర్ కండక్టింగ్ సెంట్రల్ సోలెనాయిడ్ నాణేన్ని కూడా విజయవంతంగా పరీక్షించారు. దీనిని ఫ్యూజన్ రియాక్టర్ గుండె అని పిలుస్తారు. ఇది కారు ఇంజిన్‌లోని స్పార్క్ ప్లగ్ లాగా పనిచేస్తుంది. ఫ్యూజన్ రియాక్టర్‌లో ఈ భాగం చర్యకు అవసరమైన ప్లాస్మాను ప్రారంభించడానికి, నిర్వహించడానికి సహాయపడుతుంది.

**ప్రపంచంలోనే అతిపెద్ద సూపర్ కండక్టింగ్ అయస్కాంతం**

ప్రపంచంలోనే ఇప్పటివరకు నిర్మించిన అతిపెద్ద సూపర్ కండక్టింగ్ ఫ్యూజన్ రియాక్టర్ అయస్కాంతం ఇదేనని పరిశోధకులు చెబుతున్నారు. దీని పరిమాణం ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ కోసం నిర్మించిన ఇలాంటి అయస్కాంతం కంటే 1.3 రెట్లు పెద్దది. ఇది నిల్వ చేయగల శక్తి కూడా మూడు రెట్లు ఎక్కువ. ఇప్పటి వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్యూజన్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను పేర్కొంటున్నారు.

**శక్తివంతమైన అయస్కాంతం ఎలా పనిచేస్తుంది?**

ఈ అయస్కాంతం చాలా శక్తివంతమైన అయస్కాంత క్షేత్రాన్ని సృష్టిస్తుంది. ఇది ప్లాస్మాను రియాక్టర్ లోపలే బంధించి, గోడలను తాకకుండా నిరోధిస్తుంది. ఈ ప్లాస్మా అనేది 100 మిలియన్ డిగ్రీల సెల్సియస్ వరకు వేడి చేయబడిన ఒక వాయువు. ఈ సాంకేతికతను పూర్తిగా దేశీయ ముడి పదార్థాలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అభివృద్ధి చేశామని చైనా చెబుతోంది. దీనివల్ల ఫ్యూజన్ కోసం విదేశీ సరఫరాదారులపై బీజింగ్ ఆధారపడటం తొలగిపోయింది. 2030 నాటికి న్యూక్లియర్ ఫ్యూజన్ ద్వారా వాణిజ్యపరంగా విద్యుత్తును ఉత్పత్తి చేయాలనే చైనా లక్ష్యానికి ఈ ప్రయోగ విజయం అతిపెద్ద పునాదిగా నిలిచింది.

# బోధి పాఠశాలలో అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు, మహిళా భద్రతపై అవగాహన సదస్సు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, నారాయణ ఖేడ్ :**
మంగళవారం రోజు బోధి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల రక్షణ, భద్రతే ధ్యేయంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆపద సమయంలో ఉపయోగపడే వివిధ హెల్ప్‌లైన్ నంబర్లపై పూర్తి అవగాహన కల్పించారు: వర్తమాన కాలంలో స్మార్ట్‌ఫోన్ వాడకం వల్ల కలిగే ఉపయోగాలు, అదే సమయంలో దానివల్ల ఎదురయ్యే అనర్థాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. మహిళలు మరియు బాలికల రక్షణ, సాధికారత నిమిత్తం "బేటీ బచావో - బేటీ పడావో" కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ, బాలికల భద్రతకు సంబంధించి పలు ముఖ్యమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధి నర్సింహులు, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ తులసిరామ్, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం, పాఠశాల సిబ్బంది విజయ్ కుమార్ లక్ష్మణ్ సాగర్, నిర్మలా, సిద్దు, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

# పిల్లలకు సంస్కారం నేర్పించండి..!

## - దత్తగిరి పీఠాధిపతి డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, జహీరాబాద్:**
పిల్లలకు దేశభక్తితో పాటు మంచి సంస్కారం నేర్పించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి, మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజు అన్నారు. మంగళవారం ఆశ్రమంలోని వైదిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల, వేద, కళాశాల విద్యలను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, వినయం, సంస్కారం కూడా తప్పనిసరిగా నేర్పించాలని సూచించారు. పిల్లల్లో చిన్నప్పటి నుంచే మంచి సంస్కారం పెంపొందిస్తే వారు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవిస్తారని తెలిపారు. సంస్కారవంతమైన యువతే సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, దేశాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నాగేంద్రయ్య స్వామి, అనిత, పూర్వ వేద విద్యార్థులు సోమేశ్వర్, జ్ఞానేశ్వర్, నిత్యానంద, మహేష్ స్వామి, సోమేష్ పాల్గొన్నారు.

# సిడిఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవిని కలిసిన కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్

## - మున్సిపాలిటీలో సిబ్బందిని నియమించాలని వినతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, జహీరాబాద్ :**



కోహిర్ నూతన మున్సిపాలిటీలో సిబ్బందిని నియమించాలని కోరుతూ సీడీఎంఏ డాక్టర్, టికె శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీకి ఉద్యోగ నియామకాలు చేపట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ సిబ్బంది లేక అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని సీడీఎంఏ డాక్టర్ టి. కె శ్రీదేవికి విన్నవించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఆమె సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా సిబ్బందిని నియమించి నూతన మున్సిపాలిటీ అయిన కోహిర్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర శాసనసభా హామీల అమలు కమిటీ ఛైర్మన్‌గా డా.పట్లోళ్ల సంజీవరెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, నారాయణ ఖేడ్ :**
తెలంగాణ రాష్ట్ర శాసనసభ హామీల అమలు కమిటీ (కమిటీ ఆన్ గవర్నమెంట్ అస్సురాన్సెస్ ) ఛైర్మన్‌గా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం రోజు అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి ఈ కీలక బాధ్యత దక్కడం నారాయణఖేడ్ నియోజకవర్గానికి గర్వకారణమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వం తరఫున బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు,మాజీ జెడ్పీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ బాధ్యత నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఉత్సాహభరిత నినాదాలు, అభినందనల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రవాస్ యోజనలో భాగంగా పలు బూత్‌లలో బీజేపీ నాయకుల పర్యటన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, జహీరాబాద్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా నేడు పట్టణంలోని పలు బూత్‌లను సందర్శించి విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ పాల్గొని బీఎల్ఓ అధికారులతో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం అమలు తీరును తెలుసుకున్నారు. అనంతరం బీఎల్ఓ అధికారులు, భారతీయ జనతా పార్టీ బి.ఎల్.ఎ -2లు, బూత్ అధ్యక్షులతో కలిసి బూత్‌లను పరిశీలించి ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంకా కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున, అర్హులైన ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓ అధికారులకు వెంటనే అందజేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య



వ్యవస్థ బలోపేతానికి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజలందరూ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్.ఐ.ఆర్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బి.ఎల్.ఎ -2 రాయిపల్లి సునీల్ నివాసంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమం లో మాజీ ఎంపీ బీబీ పాటిల్‌తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్, రాష్ట్ర నాయకులు సుధీర్ బండారి, సుభాష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకురాలు అర్చన శారద, గంజి మంజుల, లావణ్య నాయక్, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, బీజేపీ నాయకులు సోమ అనిల్, పాలింకర్ సంతోష్, మారయ్య, మహేష్ ముదిరాజ్, అరుణ్ కుమార్, ఉప్పుని విజయ్, శివపూజ శ్రీకాంత్, వేణు, కడితే అనిరుద్ రెడ్డి, బసవరాజ్, నరేష్ పాటిల్, అప్పం రమేష్, సందీప్, మంజునాథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ జక్కా మహబూద్ రెడ్డి

**తొర్రూర్, హైదరాబాద్ పల్స్, జూలై 28 :**
పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల ఆదేశానుసారం బాధిత కుటుంబాలని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన గుండా బిక్షపతి, ఎండి యాకూబి, బండి భద్రమ్మ, రాగి భాస్కరాచారి, పల్లె పవన్, మొగిలి కొమురయ్య, ఈదునూరి సాయిలు వివిధ కారణాల చేత మృతి చందగా విషయం తెలుసుకున్న తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి, జక్కా ఇంద్రసేన రెడ్డి, చిత్రపటాలకు పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబాలను ఓదార్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి 3000 వేల చొప్పున ఏడు కుటుంబాలకు 21000/- రూపాయల నగదును ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం చొప్పున ఏడు కుటుంబాలకు కింటా 75 కేజీల బియ్యాన్ని అందించారు. జక్కన్న స్ఫూర్తితో కంటయపాలెం గ్రామానికి చెందిన మల్యాల శ్రీశైలం చనిపోయిన ప్రతి కుటుంబానికి 1000 రూపాయలు చొప్పున ఏడు కుటుంబాలకు ?7,000 రూపాయలు అందించారు. మల్యాల శ్రీశైలం పుట్టుకతో వికలాంగుడు అయినప్పటికీ సొంత వ్యాపారం ఏర్పాటు చేసుకుని కంతాయపాలెంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. పేదలకు తన వంతు సహకారం చేస్తున్న మల్యాల శ్రీశైలంని అభినందించి వారి సేవకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల సహకారంతో అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ





ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్ ప్లే స్కూల్ పై అధికారుల చర్యలు ఎప్పుడు.?

- ఇచ్చిన కంప్లైంట్ పక్కన పెట్టి ప్లే స్కూల్ కు వత్తాసు పలుకుతున్న అధికారులు.!
- నిలువ నీడ లేకున్నా స్కూల్కు ఎందుకు ఇంత ఆప్యాయత చూపుతున్నారు.?
- పైన టెనెంట్లు కింద.. స్టూడెంట్లతో ప్లే స్కూల్ నడపడం ఎంత వరకు న్యాయం.
- ప్రశ్నించిన సామాన్యులపై విరుచుకు పడుతున్న పాఠశాల యాజమాన్యం
- అడ్డు అదుపు లేని యువన్ ప్లే స్కూల్ ఆగడాలు

**కుత్బుల్లాపూర్, జులై 28, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ కైసర్ నగర్ యువన్ ప్లే స్కూల్ పై చెర్యలు ఎప్పుడు అని స్థానిలు ప్రశ్నిస్తున్నారు అభం శుభం తెలియని పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యువన్ ప్లే స్కూల్ కుత్బుల్లాపూర్ కైసర్ నగర్లో యువన్ పాఠశాల యాజమాన్యం ఆడిందే అట పడిందే పాట గా మారింది ప్లే స్కూల్ కు సరైన వసతులు లేకుండా ఎలా నడుపుతున్నారు అని చుట్టూ ఉన్న వారు ప్రశ్నించగా మా ఇల్లు మా ఇష్టం మీరు ఎవ్వరు మమల్ని అడగటానికి అని వారిని దాబాఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇంకా ఎక్కువ మాట్లాడితే మేము ఏంటో






చూపిస్తాం అంటున్నారు ఇది ఇలాగే కొనసాగితే వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది ఈ విషయం పై గత నెల (ఎం ఈ ఓ) కు వినతి పత్రం ఇవ్వగ ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం అంతే కాకుండా కలెక్టర్ ఆఫీస్ (డి ఈ ఓ) ఇన్వార్డ్ లో కూడా వినతి పత్రం అందచేసిన చర్యలు మాత్రం సూన్యం పలు పత్రికల్లో కూడా పర్చురించిన వాటికీ స్పందన లేకుండ పోయింది అని స్థానికులు ఆవేదన వెక్తం చేస్తున్నారు ప్లే స్కూల్ వద్దని మేము చెప్పడం లేదు కానీ వాటికీ సరైన పద్దతిలో నడపమనండి కోరుకుంటున్నాము పైన టెనేనట్లు కింద స్టూడెంట్లు అనేది మాత్రం సహించేది లేదు పిల్లల భవిష్యత్తు బాగుండాలి అని మా పోరాటం అభం శుభం తెలియని పసి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యువన్ ప్లే స్కూల్ పై తగిన చేర్యలు తీసుకొవాలి అని స్థానికులు కోరుతున్నారు.

## మేడ్చల్ డిపో గేటు ఆవరణలో కార్గో వేలం

### జూలై 30 వ తేదీన వివిధ విభాగాల పార్సిల్స్ వేలం

**జూలై 28, మేడ్చల్, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ పట్టణంలోని సమస్త ప్రజానీకానికి, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మరియు ప్రయాణీకులకు తెలియజేయునది మేడ్చల్ డిపో మేనేజర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునదిగా ఏమనగా తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ మేడ్చల్ డిపో నందు కార్గో ఒ పార్సిల్ రవాణాను తెలంగాణ రాష్ట్రంతో పాటు అంతర రాష్ట్రాలలో కూడా ప్రతి నిత్యం రవాణా చేస్తున్నారు, పార్సిల్స్ విభాగంలో ప్రజా సేవ చేయుచున్నది. ఈ సేవలో అందులో భాగంగా సంబంధిత వినియోగదారులకు వారి పార్సెల్స్ ని తీసుకు వెళ్లాల్సిందిగా ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసినప్పటికిని వారి పార్సిల్ ను తీసుకపోవడంలో విఫలం అయినారు. నవంబర్ - 2024 నుండి మే-2026 వరకు కస్టమర్స్ తీసుకువెళ్లని పార్సిల్స్ ను వేలం వేయబడుచున్నది. ఇట్టి వేలంలో ఆ పార్సిల్ యొక్క షిప్మెంట్ వాల్యూ మీద 50% కే వేలం వేయబడును. వేలం తేది 30-07-2026 మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు మేడ్చల్ డిపో గేటు ఆవరణలో వేలం వేయబడును. కావున ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరు వేలంలో పాల్గొని అట్టి పార్సిల్ ను వేలం ద్వారా పొందగలరని ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయుచున్నాము. ఆటోమొబైల్ విడిభాగాలు, బయో మెడికల్ వస్త్రం, ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్, జనరల్ ఫార్మా,రైస్ ఒ అగ్రి స్టేషనరీ మొత్తం 30 రకాల వస్తువులను వేలం వేస్తున్నట్టు మేడ్చల్ డిపో మేనేజర్ కె పరిమళ డిపో తెలిపారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలే భవిష్యత్ విజయానికి పునాది: ప్రిన్సిపాల్ హెలెన్ రాణి

**హైదరాబాద్ పల్స్, జూలై 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**




విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం చిన్ననాటి నుంచే పెంపొందాలని డోర్నకల్‌లోని సెయింట్ అగ్నేష్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. హెలెన్ రాణి అన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు నాయకత్వ వికాసం, క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నాయకత్వ నైపుణ్యాలను వెలికితీయడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమయపాలన, బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఆదర్శ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని ఆమె వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ పి. ఆంథోని మాట్లాడుతూ, స్కూల్ లీడర్లుగా ఎంపికైన విద్యార్థులు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ పాఠశాల క్రమశిక్షణను పరిరక్షించడంలో కీలక బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ లీడర్లుగా ఎంపికైన విద్యార్థులకు బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలువురు కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ములుగు సరోజన మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన బీర్ల ఐలయ్య, సరోజన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో



ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన కొండపల్లి సాంబ రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు. సాంబ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆత్మకూరు మండలం మోదుగుంట గ్రామానికి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ సుదగాని కుమార్ సతీమణి మహేశ్వరి మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహేశ్వరి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## జగద్గిరిగుట్టలో పాము కలకలం: ఖాళీ స్థలంలో చెత్త పేరుకుపోవడమే కారణం...?



**కుత్బుల్లాపూర్ , జులై 28, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** జగద్గిరిగుట్ట పరిధిలోని పొలాల బస్తి, రోడ్ నంబర్ 7 లో మంగళవారం పాము కలకలం సృష్టించింది. ఓ స్థానిక నివాసి ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో, అక్కడ పెద్ద ఎత్తున ఎలుకలు, పాములు సంచరిస్తున్నాయని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితు తెలిపిన వివరాల ప్రకారం.. తన ఇంటికి ఆనుకుని ఉన్న ఖాళీ ప్లాట్‌లో గల చెత్తాచెదారం వల్ల నిత్యం ప్రమాదకరమైన పాములు ఇంటి పరిసరాల్లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పెద్ద పాము సంచరించడం తో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ విషయంపై సదరు ఖాళీ స్థలం యజమానికి ఎన్నిసార్లు విన్నవించినా, చెత్తను తొలగించి స్థలాన్ని పరిశుభ్రంగా ఉంచమని వేడుకున్నా అతను పెడచెవిన పెడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. యజమాని నిర్లక్ష్యం వల్ల తమ ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జీహెచ్ఎంసీ (జి హెచ్ ఎం సి ) అధికారులు స్పందించి, సదరు స్థల యజమానికి నోటీసులు జారీ చేసి, ఖాళీ ప్లాట్‌లోని చెత్తను తక్షణమే తొలగించేలా చర్యలు చెత్త వేసే వారికీ రుసుము చెల్లింపులు చేపట్టి చర్యలు తీసుకోవాలని బస్తి వాసులు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిపిఓ ఆకస్మిక తనిఖీ

### రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి బి. అనూష



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపిఓ గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అభివృద్ధి పనులు, నిధుల ఖర్చు, పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి సంపత్ శ్రీనివాస్ ను పలు అంశాలపై అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. రికార్డుల నిర్వహణలో మరింత పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఈ తనిఖీ సమయంలో గ్రామ సర్పంచ్ మంద నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్నతో పాటు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## చల్లా మోహన్ రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బైరి విశ్వనాథం గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఏ.వి.యన్ గార్డెన్ లో పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్లా మోహన్ రెడ్డి దశదినకర్మలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మారెడ్డి, మారుపాక రాజిరెడ్డి, నందదీపం భూమలింగం, నాగు శ్రీధర్ రావు,కోకల శ్రీనివాస్, అబ్బ సాని శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నుండి గెలిచి... టిఆర్ఎస్ అధ్యక్షులు కవితకు బహుమతిగా ఇద్దాం

**తెలంగాణ రక్షణ సేనలో ఉద్యమకారులకు పెద్దపీట.**

**గజ్వేల్ అభివృద్ధి కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధం.**

**దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గం గజ్వేల్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, సిద్దిపేట జిల్లా:** తెలంగాణ రక్షణ సేనలో ఉద్యమకారులకు పెద్దపీట వేస్తుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుండి టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి అధ్యక్షురాలు కవితకు బహుమతిగా ఇద్దామని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. గజ్వేల్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా ఆయన మంగళవారం గజ్వేల్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీ మహిళలు, యువత, ఎస్సీ, బీసీ, మైనారిటీ తదితర వర్గాలకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ లోని ఉద్యమకారులు ఆత్మ విమర్శ చేసుకోవాలని, ఏ ఒక్కరికి కూడా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ నేత కవితతో కలసి రావాలని,



తద్వారా మనను నమ్ముకున్న పేద, బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ న్యాయం చేయగలుగుతామని అన్నారు. ముఖ్యంగా దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండగా, కెసిఆర్ పై ఉన్న వ్యక్తిగత కక్షతో సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తున్నట్లు విమర్శించారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరిట పేదల ఇండ్లను కూల్చివేయగా, వారికి ఇప్పటివరకు న్యాయం జరగ లేదని, ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కట్టిన భవనాలు నిరుపయోగంగా ఉండగా, రూ కోట్లు వెచ్చించి నిర్మించిన రింగ్ రోడ్డు అందుబాటులోకి తేవడంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఎద్దేవా చేశారు. పెరిగిన గజ్వేల్ జనాభాను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేయాల్సిన యంత్రాంగం పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. సామాజిక



తెలంగాణ ఏర్పాటు టిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత లక్ష్యం కాగా, గజ్వేల్ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ప్రాణాలు అర్పించడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు. ఇందిరా పార్క్ చౌరస్తా నుండి కోట మైసమ్మ ఆలయం వరకు చేపట్టాల్సిన అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని, ఇందుకోసం స్థానిక కాంగ్రెస్ నేతలు చరవ చూపాలని డిమాండ్ చేశారు. అలాగే గజ్వేల్ అభివృద్ధిని కొన్ని వర్గాలు అడ్డుకుంటుండగా, పద్ధతి మార్చుకోని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, నాయకులు నవీన్, కుమార్ అశోక్, రాజు, చందు, సురేష్, రమేష్, ప్రసాద్, నర్సింలు, నరేష్, శ్రావణ్, నాగరాజు, హరి, మిస్బా, రతిక్, అబ్బు పాల్గొన్నారు.

## ఉద్యమ సేవలకు గుర్తింపు.. జిల్లా సెక్రటరీగా కోదాటి వెంకన్న నియామకం

**హైదరాబాద్ పల్స్, జూలై 28, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల సంఘం జిల్లా సెక్రటరీగా కోదాటి వెంకన్నను రాష్ట్ర నాయకత్వం నియమించింది. తెలంగాణ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ నాయకులు రజినీకాంత్ ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మేకల రామారావు మంగళవారం తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ఉద్యమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కోదాటి వెంకన్న సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు వారు పేర్కొన్నారు. జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమాలను సమర్థవంతంగా నిర్వహించడం లో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాటి వెంకన్న మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ఉద్యమ ఆశయాల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సంఘం బలోపేతం, ప్రజా హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్న



ఆయన, తన ఎన్నికకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సహకారంతో ఉద్యమ లక్ష్యాల సాధనకు మరింత అంకితభావంతో పనిచేస్తానని కోదాటి వెంకన్న వెల్లడించారు.

## అనాథ చిన్నారుల చిరునవ్వుల్లో చేకూరి సుజాత జన్మదిన వేడుకలు

**సేవాభావానికి నిదర్శనంగా ప్రత్యేక కార్యక్రమం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, ఖమ్మం :** ఖమ్మం నగరంలోని కరుణగిరి ప్రాంతంలో ఉన్న అనాథ చిన్నారుల ఆశ్రమంలో మంగళవారం చేకూరి సుజాత జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆర్భాటాలకు దూరంగా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో జన్మదినాన్ని జరుపుకోవాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. తాళ్లూరి గంగాధర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన షేక్ జానీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆశ్రమంలోని చిన్నారులతో ఆప్యాయంగా మమేకమైన నిర్వాహకులు వారితో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులతో కలిసి ఆనందాన్ని పంచుకుంటూ ఆత్మీయ వాతావరణంలో వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని చిన్నారులందరికీ ప్రత్యేకంగా చికెన్‌తో కూడిన రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు స్వయంగా చిన్నారులకు భోజనం వడ్డించి వారి క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు ఆనందంగా భోజనం చేసి నిర్వాహకుల సేవాభావాన్ని అభినందించారు. ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. అనాథలు, నిరుపేదలు, ఆపన్నులకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మానవత్వాన్ని చాటడంతో పాటు సమాజంలో సేవాస్ఫూర్తిని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం హృద్యమైన వాతావరణంలో సాగగా, ఆశ్రమ నిర్వాహకులు షేక్




జానీతో పాటు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

## ఆధునిక వైద్యం మరింత చేరువలోకి!

**అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**

**ఆల్వాల్, జూలై 28,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** కంటోన్మెంట్ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ (తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సస్ ) ఆసుపత్రి పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ దశలు, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు సరిపోయే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులు కూడా పెరగాలని అందుకే ప్రభుత్వం తగిన నిధులు కేటాయిస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా సహకరిస్తుందని అన్నారు. పేద ప్రజలకు పెద్దాసుపత్రి అంటే కేవలం గాంధీ, ఉస్మానియా లే కాకుండా ఇలా నగరం చుట్టూ టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం పై దృష్టి సారించిందని అన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో కేవలం 14 శాతం మాత్రమే పనులు అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక ఇప్పుటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే కంటోన్మెంట్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అత్యాధునిక పరికరాలు విదేశాల నుంచి తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అదే సమయంలో పనులు నత్తనడకన సాగకుండా నిర్ణీత ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆర్ అండ్ బి డిపార్ట్ మెంట్ అధికారులు ఉషారాణి, ప్రదీప్ హెల్త్ డిపార్టెమెంట్ అధికారి వెంకట్రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# హైడ్రా పై హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు

**తొర్రూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జులై 28 :** పేదల ఇళ్ళు నిర్దాక్షిణ్యంగా కూలగొడుతూ హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి చేస్తున్న అరాచకాలకు చరమగీతం పాడుతూ హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు లాంటిది అని బీజేపీ రాష్ట్ర నాయకులు లేగా రాంమోహన్ రెడ్డి తెలిపారు. రేవంత్ సర్కారు నియంత హిట్లర్ పాలనను తలపిస్తోంది. పేదలు రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న ఇళ్ళను హైడ్రా పేరుతో కూల్చివేయడం దుర్మార్గం అని తెలిపారు. తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రవాసీ యోజన-సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది అని, ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల వాహన ప్రమాదంలో గాయపడిన బీజేపీ లీగల్ సెల్ నాయకుడు గంధం రాజు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా నాయకులు



చలువాది సత్యనారాయణ, మంగళపల్లి యాకయ్య, సిహెచ్. విజయ్ కుమార్, నూకల నవీన్, కాసోజు శ్రీనివాస్ చారి, కొండపల్లి శ్రీనువాస్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టుడుకుతున్న పీవోకే.. పోలీసుల కాల్పుల్లో 20 మంది మృతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28 :** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ నిరసనలతో అట్టుడుకుతోంది. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. జేఏఏసీ ముజఫరాబాద్‌కు చేపట్టిన లాంగ్ మార్చ్‌కు ముందు పలుచోట్ల ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు, భద్రతా దళాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.రావాల్కోట్‌లో ఎన్నికలను బహిష్కరించి నిరసన తెలుపుతున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ భద్రతాదళాలు బాష్పవాయువు ప్రయోగించడంతోపాటు కాల్పులు జరిపాయి. ఈ



ఘటనలో కనీసం 20 మంది మరణించారు. వందలాదిమంది గాయపడ్డారు. మరోవైపు నిరసనకారులు రావాల్కోట్‌లోకి వెళ్లకుండా ప్రధాన మార్గాలను అధికారులు మూసివేశారు. ఈ ప్రాంతంలో విద్యుత్, ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్‌లను నిలిపివేసి కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు.కాగా, పాక్ ఆక్రమిత్ కశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో 45 స్థానాలకు గాను 12 స్థానాలను పాక్‌లో నివసిస్తున్న కశ్మీర్ శరణార్థులకు రిజర్వ్ చేయడాన్ని జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ స్వతంత్ర ప్రతిపత్తిని అణచివేసేందుకు పాక్ కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌లను తీసుకొచ్చిందని జేఏఏసీ ఆరోపిస్తోంది. పీవోకేను తన నియంత్రణలో పెట్టుకునేందుకు పాక్ అడ్డదారుల్లో ప్రయత్నిస్తోందని మండిపడుతోంది.

# మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మహిళల ఆత్మహత్య..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, మాదాపూర్ :** మంగళవారం నాడు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానామెట్, అపర్ణ ఆర్చిడ్స్ విల్లా నెం.33లో నివాసం ఉంటూ హౌస్‌కీపింగ్ పనులు చేస్తున్న సునీలతా దాస్ (20), స్వస్థలం జాజ్‌పూర్ జిల్లా, ఒడిశా రాష్ట్రం, తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల ప్రకారం మృతురాలి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని, వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని తెలిపారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ ఉమెన్స్ హాస్టల్, పత్రికానగర్, ఇమేజ్ హాస్పిటల్ వెనుక ఉన్న హాస్టల్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న రమినేని మంజూష (24) తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ






సభ్యులు మృతురాలి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని తెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# ఆ సమాచారం ఇస్తే 50వేల రూపాయల నగదు ప్రోత్సాహకం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, సెంట్రల్ డెస్క్ :** లింగ నిర్ధారణ నేరమని, లింగ నిర్ధారణ చేసేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పదేపదే స్పష్టం చేస్తుంది. లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం అమలు అవుతున్నా, లింగ నిర్ధారణ చేసే కేంద్రాలపైన కఠిన చర్యలు తీసుకుంటున్నా ఇంకా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో ఆడపిల్లల నిష్పత్తి గణనీయంగా పడిపోతుంది.

**లింగ నిర్ధారణ చేసే కేంద్రాల విషయంలో కఠిన చర్యలు**

కడుపులో ఉన్న బిడ్డ ఆడనా, మగా అనేది తెలుసుకోవటం, ఆడపిల్ల అయితే గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్ చేయించుకోవటం వలన బాలికల నిష్పత్తి బాగా తగ్గుతుంది. ఈ క్రమంలో బాలికల నిష్పత్తి బాగా తగ్గిన హనుమకొండ జిల్లాలో కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లింగ నిర్ధారణ చేసే కేంద్రాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణల కట్టడికి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు.

**ఆ పని చేస్తే 50 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం**

జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్టు ఎవరికైనా ఖచ్చితమైన సమాచారం తెలిస్తే తమకు సమాచారం అందించాలని, తమకు



ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి 50 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం ఇస్తామని ప్రకటన చేశారు. ఇక ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఖచ్చితమైన సమాచారం ఉంటే 6300030940 నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కడైనా మొబైల్ స్కానింగ్ మిషన్ లతో లింగ నిర్ధారణ చేస్తే సమాచారం ఇవ్వాలి గతంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 3 స్కానింగ్ మిషన్ లను సీజ్ చేయడం జరిగిందని, ఎక్కడైనా మొబైల్ స్కానింగ్ మిషన్ లు గాని, లింగ నిర్ధారణ చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం ఉంటే తప్పక తమ దృష్టికి తీసుకు రావాలని డీఎంహెచ్ఓ అప్పయ్య తెలిపారు. లింగ వివక్షత, లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలతో పాటు చట్టం ఉల్లంగించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంహెచ్ఓ తెలియ చేశారు.

**ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలోనే అబార్షన్**

క్షేత్ర స్థాయి లో పని చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్ లు అప్పటికే ఒకరు లేదా ఇద్దరు ఆడ పిల్లలను కలిగి ఉన్న వారికి అవగాహన కలిగించడమే కాకుండా వారి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినట్టు తెలిపారు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సి ఎంటిపి చట్టం ప్రకారం గుర్తింపు పొందిన ఆసుపత్రులలో ప్రత్యేక పరిస్థితులలో చట్టం నియమాలకు లోబడి అబార్షన్ కు అవకాశం ఉందన్నారు.

**ఆడబిడ్డ అని తెలుసుకుని అబార్షన్ చేయించుకోవటం నేరం**

అంతే కానీ పుట్ట బోయే బిడ్డ ఆడ పిల్ల అని తెలుసుకొని అబార్షన్ కు పాల్పడటం శిక్షార్హం అన్నారు. మరి ముఖ్యంగా నాటు పద్దతులు, స్వంత వైద్యశీ, అర్హత లేని వైద్యుల వద్ద కు వెళ్ళడం ద్వారా ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు.

# జిల్లా కేంద్రంలో 'ద న్యూస్' మ్యాగజైన్ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరణ
### జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం రోజు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా 'దా న్యూస్' మ్యాగజైన్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా థా మ్యాగజైన్ జిల్లా కరస్పాండెంట్ నక్క శ్రీనివాస్ కి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు నిజాయితీతో కూడిన వార్తలను అందిస్తూ సమాజ అభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దా న్యూస్ మ్యాగజైన్ కరస్పాండెంట్ నక్క వాసు, నిజం న్యూస్ జిల్లా బ్యూరో సత్యనారాయణ, వార్త తరంగాలు జిల్లా బ్యూరో రత్నకుమార్, తెలంగాణ చౌరస్తా జిల్లా బ్యూరో రిషి, మీడియా టుడే రిపోర్టర్ వినోద్ అక్షిత రిపోర్టర్, సతీష్ తో పాటు పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న జర్నలిస్టులు మ్యాగజైన్ మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వార్తలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

# మేడ్చల్ డిపోలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్

### స్వాగతం పలికిన డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్



**జూలై 28, మేడ్చల్,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** మంగళవారం రోజు మేడ్చల్ డిపోకు విచ్చేసిన గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ కి డిపో మేనేజర్ మరియు అసిస్టెంట్ మేనేజర్ సి. రామారావు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, ఉద్యోగులు హాజరై ఆత్మీయంగా స్వాగతం తెలిపారు.


# అట్టుడుకుతున్న పీవోకే.. పోలీసుల కాల్పుల్లో 20 మంది మృతి





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28 :** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ నిరసనలతో అట్టుడుకుతోంది. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. జేఏఏసీ ముజఫరాబాద్‌కు చేపట్టిన లాంగ్ మార్చ్‌కు ముందు పలుచోట్ల ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు, భద్రతా దళాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.రావాల్కోట్‌లో ఎన్నికలను బహిష్కరించి నిరసన తెలుపుతున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ భద్రతాదళాలు బాష్పవాయువు ప్రయోగించడంతోపాటు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో కనీసం 20 మంది మరణించారు. వందలాదిమంది గాయపడ్డారు. మరోవైపు నిరసనకారులు రావాల్కోట్‌లోకి వెళ్లకుండా ప్రధాన మార్గాలను అధికారులు మూసివేశారు. ఈ ప్రాంతంలో విద్యుత్, ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్‌లను నిలిపివేసి కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు.కాగా, పాక్ ఆక్రమిత్ కశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో 45 స్థానాలకు గాను 12 స్థానాలను పాక్‌లో నివసిస్తున్న కశ్మీర్ శరణార్థులకు రిజర్వ్ చేయడాన్ని జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ స్వతంత్ర ప్రతిపత్తిని అణచివేసేందుకు పాక్ కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌లను తీసుకొచ్చిందని జేఏఏసీ ఆరోపిస్తోంది. పీవోకేను తన నియంత్రణలో పెట్టుకునేందుకు పాక్ అడ్డదారుల్లో ప్రయత్నిస్తోందని మండిపడుతోంది.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల జిల్లా కమిటీల రద్దు

**-పల్లే పల్లెకు తరలండి ఎమ్మార్పియస్, ఎంఎస్పీ నూతన గ్రామ, మండల నూతన కమిటీల నిర్మాణం చేయండి**

**- భవిష్యత్ సామాజిక ఉద్యమాలకు సిద్ధంకండి**

**- సెప్టెంబర్ 9న వరంగల్ లో జరుగే నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ నూతన కమిటీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**- ఎమ్మార్పియస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణం లోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జాతీయస్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఉన్న కమిటీలను రద్దు చేయడం జరిగింది. అదేవిధంగా నూతన గ్రామ, మండల నూతన కమిటీల నిర్మాణం కొరకు మంగళవారం రోజు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభ అధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కు నూతన ఇన్చార్జిగా ప్రకటించిన బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 9 తేదీన జాతీయ సమావేశం జరుగుతుందని నేటి నుండి 40 రోజుల కార్యాచరణలో కుల మత దూరహంకారం, కులవివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై గ్రామ మండల నూతన కమిటీల నిర్మాణాలకై శ్రమించే నాయకత్వం కోసం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ కమిటీల నూతన నిర్మాణం జరుగాలని పిలుపునిచ్చారు.మండల ఇంచార్జిలను ఈ రోజు సాయంత్రం కళ్ళ సెలెక్ట్ చేసి సర్క్యులర్ ద్వారా వెల్లడిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, దుబ్బ రామకృష్ణ మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ, బోయ లింగ స్వామి మాదిగ, గోసంగి పరమేష్ మాదిగ, నల్ల స్వామి మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, ఆడేపు శ్రీనువాస్ మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, కందుల నర్సింగ రావ్ మాదిగ, అందే సాయి, పనుమటి సతీష్ మాదిగ, బాలేంల నరేష్ మాదిగ, పుల్లూరి రవి మాదిగ, బోయ కిరణ్ మాదిగ, మాసాయిపేట రాజు మాదిగ, రవి మాదిగ, సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**మెనూ ప్రకారం రుచికరమై భోజనం అందించాలి**

**ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజూ క్రీడా తరగతులు నిర్వహించాలి**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్ విధానం ద్వారా పరిశీలించి, ఉపాధ్యాయులందరూ విధులకు హాజరయ్యారా లేదా అని ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు నాణ్యమైన, రుచి కరమైన ఆహారం అందిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలలో త్రాగునీరు, నీటి సరఫరా సక్రమంగా ఉందా అని అడిగితెలుసుకున్నారు. మరుగుదొడ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నిరంతర నీటి సరఫరా ఉందా అని, ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తొమ్మిదో తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ... భవిష్యత్ లో మీరు ఏమి కావాలని అనుకుంటున్నారని, దానికోసం మీరు ఏమి చేయాలని అడిగారు, మంచిగా చదుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాలలో నాణ్యమైన రుచికరమైన భోజనం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ క్రీడా తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి వారికి ఇష్టమైన క్రీడలు ఏంటి అని అడిగితెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి , సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారా, ఏయే అంశాలపై శిక్షణ ఇస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పించి, డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ అందించాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం మరియు తరగతుల నిర్వహణ మొదలైన అంశాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ మరియు సిబ్బంది నాగేశ్వర రావు, కరుణాకర్, రవీందర్, శ్వేత, శ్రీధర్, లక్ష్మణ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ స్కామ్ నేరస్థులకు 'ఉరిశిక్ష'.. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, సెంట్రల్ డెస్క్ :**
సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై మయన్మార్ ప్రభుత్వం ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ స్కామ్ కేంద్రాల్లో పనిచేయడానికి ప్రజలను అక్రమంగా నిర్బంధించి, వారిపై తీవ్ర హింసకు పాల్పడే నేరస్థులకు ఉరిశిక్ష విధించే అధికారాలను ఇస్తూ రూపొందించిన నూతన చట్టానికి మయన్మార్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. మయన్మార్ రాజధాని నెపిడాలో ఇవాళ జరిగిన ఉభయ సభల ఉమ్మడి సమావేశంలో యాంటీ-ఆన్‌లైన్ స్కామ్ బిల్లును ప్రతినిధులు ఆమోదించినట్లుగా యూనియన్ పార్లమెంట్ స్పీకర్ ఆంగ్ లిన్ ద్వే వెల్లడించారు. బిల్లు ముసాయిదాలో ఎలాంటి మార్పులు లేకుండానే మరణశిక్ష నిబంధనను యథాతథంగా ఆమోదించినట్లుగా దిగువ సభ ఎంపీ ఏ చాంగ్ ధృవీకరించారు.

**కఠిన శిక్షలు, నిబంధనలు ఇలా..**
ఆన్‌లైన్ స్కామ్‌లు చేయాలని ఒత్తిడి తెస్తూ వ్యక్తులను అక్రమంగా బంధించడం, తీవ్రంగా హింసించడం, క్రూరంగా ప్రవర్తించడం వంటి నేరాలకు పాల్పడితే 10 ఏళ్ల నుంచి జీవిత ఖైదు వరకు శిక్ష విధిస్తారు. ఒకవేళ ఈ హింస కారణంగా బాధితుడు మరణిస్తే నేరస్థులకు తప్పనిసరిగా ఉరిశిక్ష విధిస్తారు. అదేవిధంగా ఆన్‌లైన్ స్కామ్ కేంద్రాలను నడిపే వారికి, క్రిప్టోకరెన్సీ, డిజిటల్ కరెన్సీ మోసాలకు పాల్పడేవారికి గరిష్ఠంగా జీవిత ఖైదు విధించేలా చట్టంలో నిబంధనలు చేర్చారు. కాగా, మయన్మార్‌లో అక్రమంగా నడుస్తున్న ఆన్‌లైన్ స్కామ్ సెంటర్లు ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల డాలర్ల మోసాలకు వేదికగా మారాయి. విదేశాల నుంచి ఉద్యోగాల పేరిట మానవ అక్రమ రవాణా ద్వారా తీసుకువచ్చిన




వ్యక్తులను కాల్ సెంటర్లలో బంధించి, బలవంతంగా క్రిప్టో, డెటింగ్ మోసాలు చేయిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో యాంటీ-ఆన్‌లైన్ స్కామ్ బిల్లుకు ఆమోదం తెలపడం విశేషం.

## సింధు జలాల ఒప్పందంపై భారత్ కఠిన నిర్ణయం.. ఇకపై బెదిరింపులు సాగవు!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28 :**
సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారతదేశ నిర్ణయంపై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ప్రపంచంలోని దాదాపు ప్రతి వేదికపైనా పాకిస్థాన్ ఇండియాకు వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేస్తోంది. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా నిలిపివేయలేదని పాకిస్థాన్ వాదిస్తోంది. సింధు జలాల ఒప్పందం కింద ప్రవహించే నదుల ప్రవాహ మార్గాన్ని భారత్ మళ్లిస్తే.. అది పాకిస్థాన్‌లో కరువుకు కారణమై, లక్షలాది మంది ప్రజలను ప్రభావితం చేస్తుందని కూడా చెబుతోంది. అయితే నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని భారత్ స్పష్టంగా పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం మానుకోవలసి ఉంటుంది.

**పాకిస్థాన్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య:**
1990ల నుంచి పాకిస్థాన్ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతూ వస్తోంది. కాశ్మీర్, ఇతర ప్రాంతాలలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడమే కాకుండా, ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటుకు కూడా పాక్ మద్దతునిచ్చింది. గత 10 సంవత్సరాలుగా, ఉగ్రవాద దాడులపై తాము మౌనంగా ఉండబోమని భారత్ పాకిస్థాన్‌కు స్పష్టంగా సంకేతాలు ఇచ్చింది. పాకిస్థాన్ చొచ్చుకెళ్లి భారత్ దాడులు జరిపి, ఉగ్రవాద వెన్ను విరిచేందుకు ప్రయత్నించిన సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సింధూర్ వంటివి వీటికి ప్రధాన ఉదాహరణలుగా నిలిచాయి.

**పాకిస్థాన్‌కు భారీ నష్టం:**
2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడి భారత సహనాన్ని కోల్పోయేలా చేసింది. ఫలితంగా భారత్ తీవ్రమైన చర్య తీసుకుని సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. నీటిని ఆయుధంగా వాడుకునే ప్రయత్నంగా పాకిస్తాన్ దీనిని ఖండిస్తున్నప్పటికీ.. దాని ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు నీరు అత్యంత కీలకం అన్నది వాస్తవం. ఈ ఒప్పందం ప్రకారం సింధు నది నీటిలో సుమారు 80 శాతం పాకిస్తాన్‌కు అందుబాటులో ఉంది. ఈ నీటి వనరులే దేశంలోని చాలా వ్యవసాయానికి ఆధారం, అలాగే పాకిస్తాన్ జీడీపీలో సుమారు నాలుగో వంతుకు, మొత్తం శ్రామిక శక్తిలో మూడో వంతుకు ఉపాధి కల్పిస్తున్నాయి. భారత్ సింధు జలాల ఒప్పందం కింద నదీ సమాచారాన్ని పంచుకోవడాన్ని నిలిపివేసింది. అనేక కొత్త ఆనకట్టల నిర్మాణాన్ని



కూడా వేగవంతం చేసింది.

**సింధు జలాల ఒప్పందం పునరుద్ధరించబడదు:**
భారత్ తీసుకున్న ఈ సైనికేతర చర్య పాకిస్థాన్ నడ్డి విరిచింది. దీనివల్ల పాకిస్థాన్‌కు దీర్ఘకాలిక ఆర్థిక నష్టం వాటిల్లుతుందని భయపడుతున్నారు. ఈ ఒప్పందాన్ని ఎప్పటికీ పునరుద్ధరించబోమని హోం మంత్రి అమిత్ షా స్పష్టంగా చెప్పారు. మరోవైపు అన్ని రకాల సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ పూర్తిగా విడనాడితేనే ఒప్పందాన్ని పునరుద్ధరిస్తామని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. సింధు జలాల ఒప్పందంపై ఇద్దరు సీనియర్ భారత మంత్రుల ప్రకటనలు, దాని సస్పెన్షన్ ఒక పరిమిత, తాత్కాలిక చర్య కాదని, దీర్ఘకాలిక, నిరవధిక విధాన సాధనమని సూచిస్తున్నాయి.

## ప్రధాన్ రాజీనామా, జోషికి బాధ్యతల వెనుక భారీ వ్యూహం - అసలు లెక్క మొదలు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, సెంట్రల్ డెస్క్ :**
కాక్రోచ్ పార్టీ.. విద్యార్థుల ఆందోళన ఫలించింది. విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసారు. ప్రహ్లాద్ జోషికి విద్యా శాఖ బాధ్యతలు కేటాయించారు. ధర్మేంద్ర ప్రధాన్ నిర్ణయం ద్వారా కాక్రోచ్ పార్టీ విజయం.. మోదీ వెనుకడుగుగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. అయితే.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నిర్ణయం వేళ మోదీ టీంలో పెద్ద ఎత్తున తర్జన భర్జన జరిగింది. పరిస్థితిని పూర్తి గా అధ్యయనం చేస్తూనే... తదుపరి అడుగులకు వీలుగా రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ముఖ్యుల సమాచారం. దీని వెనుక భారీ వ్యూహం ఉందని చెబుతున్నారు.లినీట్ పేపర్ పత్రాల లీక్..లి తదనంతర పరిణామాలతో కాక్రోచ్ పార్టీ పెద్ద ఎత్తున నిరసనకు దిగింది. ఛలో పార్లమెంట్ సమయంలో చోటు చేసుకున్న ఘటనలతో ఈ వ్యవహారం కొత్త టర్న్ తీసుకుంది. విద్యార్థులకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. ప్రభుత్వం పైన ఒత్తిడి పెరిగింది. నిరసనలు పొరుగు రాష్ట్రాలకు వ్యాపించాయి. ఢిల్లీలో ఉద్రిక్తత ఏర్పడింది. అటు పార్లమెంట్ సమావేశాలు స్తంభించి పోయాయి. కాక్రోచ్ పార్టీతో చర్చల సమయంలో ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించింది. కానీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ పోరాటం కొనసాగుతుందని కాక్రోచ్ పార్టీ తేల్చి చెప్పింది. దీంతో.. ప్రధాని మోదీ ముఖ్యులతో వరుస సమావేశాలు నిర్వహించారు. భవిష్యత్ ప్రణాళికలను ఖరారు చేసారు. ఆ తరువాత పక్కా వ్యూహంలో భాగంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసారు.పార్లమెంట్ సమావేశాల వేళ వ్యూహాత్మకంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే.. నిరసనలు.. ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయని కేంద్రానికి నివేదికలు అందాయి. దీంతో, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తరువాత ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగించాలనే నిర్ణయం వెనుక ఆసక్తికర అంశాలు ఉన్నాయి. అయితే, రాజకీయంగానూ చర్చించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఈ సారి కేంద్రం మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్, వందేమాతరం వంటి కీలక బిల్లులను ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. వీటి ఆమోదం కోసం సంఖ్యా పరంగానూ సిద్ధం అవుతోంది.



ఈ సమయం లో ధర్మేంద్ర ప్రధాన్ కోసం విపక్షాలకు.. నిరసన కారులకు అవకాశం ఇవ్వటం కంటే.. ఒక అడుగు వెనక్కు వేసి ఈ బిల్లులను ఆమోదం పొందేలా చూస్తే.. భవిష్యత్ లో పూర్తి పట్టు చిక్కుతుందనే నిర్ణయానికి వచ్చారు. మంత్రిని కొనసాగించటం కంటే రాజకీయంగా దీర్ఘకాలిక వ్యూహాలను సక్సెస్ చేయటమే ముఖ్యమనే నిర్ణయానికి వచ్చారు. దీంతో.. ఈ సమావేశాల కేంద్రంగానే మోదీ ప్రభుత్వం సరి కొత్త వ్యూహాలతో మత నిర్ణయాల అమలుకు సమాయత్తం అవుతోంది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ ర్యాలీ

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి**

**డిగ్రీ, పి.హెచ్.డి, వృత్తి విద్యా అభ్యసించిన వారికి లక్షల్లో స్టైయిఫండ్ ఇస్తామని మాట తప్పిన కాంగ్రెస్**

**తెలంగాణలో ముఖ్యమంత్రి విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం సిగ్గు చేటు**

**యాదాద్రి బిజెవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ విద్యార్థుల ఫీజు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, యాదగిరిగుట్టలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో విద్యా శ ా ఖ డ ే ం మంత్రిపదవిని జెన్ జీ కి ఇవ్వాలని డో ంా ం ే ం , ముఖ్యమంత్రి విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం





సిగ్గు చేటు అన్నారు, రేవంత్ రెడ్డి పేపర్ లీకు రెడ్డిగా మారారని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతూన్నారని అన్నారు, మండలానికొక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తా అని ప్రగల్భభలు పలికి జిల్లాకు ఒకటి కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు, విద్యార్థినులకు స్కూటీ లు ఇస్తామని మాట తప్పరన్నారు, డిగ్రీ, పి.హెచ్.డి, వృత్తి విద్యా అభ్యసించిన వారికి లక్షల్లో స్టైయిఫండ్ ఇస్తామని చెప్పిన మాటలు ఉట్టి మూటలుగా మిగిలాయని అన్నారు, రాబోయే కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వానికి విద్యార్థి యువకుల చేత చేదు అనుభవం తప్పదు అని, విద్యా వ్యతిరేక విధానాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్లు మహేష్, ఆకుల చంద్రమౌళి, జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యాంసుందర్, బెల్లిదే అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్, పలుగుల సురేష్, బోడ సురేష్,మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్, కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ, ప్రభాకర్, ఆలేటి కర్ణ, బీజేవైఎం పట్టణ నాయకులు బుజ్జి బాబు, సీనియర్ నాయకులు రంగసత్యం, బండి మహేష్, జిల్లా భానుచందర్, జోగు మహేష్, ఆకుల దేవేందర్ జి వినోద్, సుధగాని శివ, డి సాయి, గాదె వంశీ శివరాత్రివంశీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరణశాసనం రాసిన ఘాట్ రోడ్డు ఇక గతం..సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న హైవే!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, సెంట్రల్ డెస్క్ :**
ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ లో చూస్తే.. అబ్బా ఈ రోడ్ ఏముంది. డ్రైవింగ్ అంటే ఇలాంటి ఘాట్ లో చేయాలి అని మురిసిపోయే రైడర్లకు మైండ్ బ్లోయింగ్ న్యూస్ ఇది. దూరం నుంచి అద్భుతంగా కనిపించే ఈ రహదారి గమ్యస్థానానికి మార్గం కాదు. ఇదు యమలోకానికి వెల్కమ్ రోడ్. ఈ ఘాట్ ఎక్కితే చాలు లారీ డ్రైవర్ల దగ్గర నుంచి సొంతంగా కారు డ్రైవ్ చేసే వారికి వరకు 6.6 కిలోమీటర్లు చేతులు వణుకుతూనే ఉంటాయి. మనం ఎంత జాగ్రత్తగా వెళ్లినా సరే ఏదో రూపంలో మృత్యువు మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. అసలు ఈ ఘాట్ రోడ్ స్టోరీ ఏంటి? ఎందుకు ఇంత హైప్ ఇస్తున్నా అనుకుంటున్నారా? మీరే చదవండిబెంగళూరు నుంచి తమిళనాడు వైపు వెళ్లే డ్రైవర్లను, ప్రయాణికులను ఏళ్ల తరబడి వణికించిన ఘాట్ రోడ్డు కథ మారబోతోంది. నిత్యం పదుల సంఖ్యలో ఘోర ప్రమాదాలు, వందలాది ప్రాణాలను బలిగొన్న భయంకరమైన రోడ్డుకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం దొరికింది. రోజుకు వేలాది వాహనాలు తిరిగే ఈ అత్యంత కీలకమైన దారిని పూర్తిగా రీమోడలింగ్ చేస్తున్నారు.

**ఏమిటీ తొప్పూర్ ఘాట్? ఎందుకంత ప్రాధాన్యం?**
తమిళనాడులోని ధర్మపురి – సేలం జిల్లాల మధ్య ఉన్న తొప్పూర్ ఘాట్.. కేవలం ఒక చిన్న రోడ్డు మార్గం మాత్రమే కాదు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలిపే అతి పెద్ద వాణిజ్య దారి. మన దేశంలోనే అతి పొడవైన జాతీయ రహదారి ఎన్ హెచ్ –44లో ఇది అత్యంత కీలకమైన భాగం. బెంగళూరు నుంచి సేలం, మదురై, తిరుచ్చి, చెన్నైతో పాటు కేరళ వైపు వెళ్లే ప్రైవేట్ బస్సులు, కార్లు, సరుకు రవాణా లారీలు ఈ




దారి గుండానే వెళ్లాలి. రోజుకు దాదాపు 60 వేల వాహనాలు, 5 వేలకు పైగా భారీ లారీలు ఈ 6.6 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు మీదుగానే వెళ్తుంటాయి.

**అసలు ఇక్కడ ఇన్ని యాక్సిడెంట్లు ఎందుకు జరుగుతున్నాయి?**
తొప్పూర్ ఘాట్ రోడ్డు డిజైన్ లో ఉన్న తీవ్రమైన లోపాలే ప్రమాదాలకు ప్రధాన కారణం. ఇక్కడ కొండ దిగేటప్పుడు డీప్ టర్నింగులు, కిందికి బాగా వంగి ఉండే రోడ్డు ఉంటుంది. భారీ లోడుతో వచ్చే లారీలు, ట్రక్కులు కొండ దిగేటప్పుడు నిరంతరం బ్రేకులు వేయాల్సి వస్తుంది. దీనివల్ల బ్రేక్ డ్రమ్స్ బాగా వేడెక్కి, ఉన్నట్టుండి బ్రేకులు ఫెయిల్ అవుతాయి. స్పీడ్ కంట్రోల్ కాక ముందెళ్లే వాహనాలపైకి దూసుకెళ్లడం, లోయలోకి పడిపోవడం లేదా బోల్తా పడటం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. 2018 నుంచి ఇప్పటివరకు 630కి పైగా ప్రమాదాలు జరగ్గా, సుమారు 80 మందికి పైగా చనిపోయారు. ఒక్కసారి ప్రమాదం జరిగితే గంటల తరబడి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర నరకం చూసేవారు.

**రూ.905 కోట్లతో మైండ్ బ్లోయింగ్ ప్లాన్!**
ఈ డెడ్లీ ఘాట్ కు చెక్ పెట్టేందుకు జాతీయ రహదారుల సంస్థ సుమారు రూ.905 కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. పాత రోడ్డును కాస్త వెడల్పు చేసి సరిపెట్టకుండా, ఇంజనీరింగ్ డిజైన్‌నే పూర్తిగా మార్చేస్తున్నారు. మొత్తం 6.6 కిలోమీటర్ల మార్గంలో ఏకంగా 3.68 కిలోమీటర్ల పొడవునా ఫ్లై ఓవర్ కమ్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. దీని కోసం దాదాపు 50 మీటర్ల ఎత్తున్న 83 భారీ కాంక్రీట్ పిల్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ప్రమాదకరమైన మలుపులన్నీ మాయమైపోతాయి.

**రోడ్డు వాలు తగ్గింపు.. సేఫ్ అండ్ స్మూత్ జర్నీ!**
ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మార్పు రోడ్డు వాలును తగ్గించడం. ప్రస్తుతం ఉన్న 5 నుంచి 9 శాతం రోడ్డు కిందికి ఉండే వాలును కేవలం 3 శాతానికి తగ్గిస్తున్నారు. దీనివల్ల భారీ లారీల బ్రేకులపై ఒత్తిడి తగ్గి, సునాయసంగా కొండ దిగడానికి వీలవుతుంది. అలాగే ఈ ఘాట్ రోడ్డును 4 లేన్ల నుంచి 6 లేన్లుగా విస్తరిస్తున్నారు. నల్లమల అడవుల గుండా సాగే ఈ కఠినమైన పనిలో ఇప్పటికే 46 శాతానికి పైగా నిర్మాణాలు పూర్తయ్యాయి.

**ట్రాన్స్‌పోర్ట్ రంగానికి పెద్ద ఉపశమనం:**
సరుకు రవాణా చేసే లారీ డ్రైవర్లకు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులకు ఈ ప్రాజెక్ట్ చాలా పెద్ద ఉపశమనం కానుంది. ఘాట్‌లో చిన్న ప్రమాదం జరిగినా 3 నుంచి 5 గంటల సమయం వృథా అయ్యేది. సరఫరాలు నిలిచిపోయి కోట్లలో నష్టం వాటిల్లేది. మార్చి 2028 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తయితే.. ప్రమాదాల భయం తప్పుతుంది. అంతేకాకుండా ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఇంధనం కూడా బాగా ఆదా అవుతుందని వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చెయ్యాలి

**తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలు కంది, పెసర, మినుములు సాగుచేసుకోవాలి**

**ప్రభుత్వం అధిక ప్రోత్సాహం అందిస్తున్న ఆయిల్ ఫాం సాగు చేపట్టాలి**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం కొలనుపాక రైతు వేదికలో రైతు నేస్తం రెండవ ఎపిసోడ్ ని పురస్కరించుకొని రైతులకు ప్రత్యేక సమావేశం మంగళవారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గమనిస్తూ, తక్కువ నీటి అవసరంతో సాగయ్యే ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుములు మరియు అలసందలు సాగు చేసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున



సబ్సిడీలు అందిస్తూ అధిక మొత్తంలో ప్రోత్సహిస్తున్న ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు అధిక సంఖ్యలో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీలత గారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వాతావరణం వాతావరణ పరిస్థితులు,ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి హేమలత, సహాయ వ్యవసాయ సంచాలకురాలు నిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్



ఆంజనేయులు, పశు సంవర్ధక శాఖ అధికారి చైతన్య, ఎపిఎం సత్యనారాయణ, కొలనుపాక, రాజానగరం సర్పంచులు యాకమ్మ వెంకటేష్ , వెంకటేశ్వరరాజు, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు రాజు, వీర మల్లయ్య, ఏఈఓ లు శివకుమార్, భార్గవి, తిరుమలరావు పంచాయతీ కార్యదర్శి ఉమేష్, ఆర్ఐ పూర్ణచందర్, జిపిఓ, సీసీ యాదగిరి,రైతులు రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకప్పుడు ప్రపంచంలో ఇన్ని భాషలు ఉండేవా?

ప్రపంచవ్యాప్తంగా ఒకప్పుడు 75 వేలకు పైగా ఉన్న భాషలు, గడిచిన కొన్ని వేల ఏళ్లలో భారీగా క్షీణించాయని ఓ నూతన అధ్యయనం వెల్లడించింది. మానవ చరిత్రలో భాషా వైవిధ్యం కొన్ని వేల సంవత్సరాల క్రితమే గరిష్ఠ స్థాయికి చేరుకుని, ఆ తర్వాత వేగంగా పతనమైందని ఈ పరిశోధన తేల్చింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 7,500 భాషలు వాడుకలో ఉండగా, ఇది చారిత్రక గరిష్ఠంతో పోలిస్తే చాలా తక్కువ అని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.పరిశోధకులు డేమియన్ బ్లాసి, క్లెయిర్ బోవెర్న్ నేతృత్వంలోని బృందం గత 12,000 సంవత్సరాల మానవ చరిత్రలో భాషల సంఖ్య ఎలా మారుతూ వచ్చిందో గణిత నమూనాల ద్వారా అంచనా వేసింది. సుమారు 12,000 ఏళ్ల క్రితం, మానవులు వేట, సేకరణ జీవన విధానంలో ఉన్నప్పుడు 4,500 నుంచి 6,200 భాషలు వాడుకలో ఉండేవని అంచనా. వ్యవసాయం ప్రారంభమై, జనాభా పెరిగి, స్థిర నివాసాలు ఏర్పడ్డాక భాషల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. సుమారు 1,000 నుంచి 3,000 ఏళ్ల క్రితం భాషల స్వర్ణయుగం నడిచిందని, ఆ సమయంలో ప్రపంచవ్యాప్తంగా 30,000 నుంచి 75,000కు పైగా భాషలు వాడుకలో ఉండేవని ఈ నమూనాలు సూచిస్తున్నాయి.అయితే, ఈ స్వర్ణయుగం తర్వాత భాషల సంఖ్య గణనీయంగా క్షీణించడం మొదలైంది. ప్రాచీన కాలంలో పెద్ద రాష్ట్రాలు, బహుళజాతి సామ్రాజ్యాల విస్తరణే దీనికి ప్రధాన కారణమని పరిశోధకులు గుర్తించారు. ఆయా సామ్రాజ్యాలు తమ భాషలను రుద్దడంతో స్థానిక భాషలు కనుమరుగయ్యాయి. సుమారు 500 ఏళ్ల క్రితం మొదలైన యూరోపియన్ వలసవాదం ఈ క్షీణతను మరింత వేగవంతం చేసిందే తప్ప, దానికి ఆద్యం పోయలేదని పరిశోధకులు స్పష్టం చేశారు. చాలామంది భావిస్తున్నట్టుగా వలసవాదంతోనే భాషల వినాశనం మొదలవలేదని ఈ అధ్యయనం తేల్చింది.ప్రాచీన కాలానికి సంబంధించిన రాతపూర్వక ఆధారాలు లేకపోవడంతో, పరిశోధకులు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆగ్నేయాసియాలోని 171 ఆదిమ సమాజాల డేటాను విశ్లేషించి ఈ అంచనాలకు వచ్చారు. "కొన్ని వేల సంవత్సరాల క్రితం వరకు మానవత్వం చాలా విభిన్నమైన సాంస్కృతిక ప్రపంచంలో నివసించిందనే విషయాన్ని మనం అంగీకరించాలి" అని ప్రధాన పరిశోధకుడు డేమియన్ బ్లాసి అన్నారు.ప్రస్తుతం వాడుకలో ఉన్న భాషల్లో సగం అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని, ప్రపంచ జనాభాలో 90 శాతం మంది కేవలం 10 శాతం భాషలనే మాట్లాడుతున్నారని ఈ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. "నేడు మనం చూస్తున్న భాషలు చరిత్రలో జరిగిన అతిపెద్ద వినాశనం నుంచి బయటపడినవి మాత్రమే. భాషల అంతర్ధానం మనం ఊహించిన దానికంటే చాలా తీవ్రంగా జరిగింది" అని సహ పరిశోధకుడు రస్సెల్ గ్రే పేర్కొన్నారు. భాషలు కేవలం సంభాషణకే కాదని, అవి సమాజాల జ్ఞానాన్ని, జ్ఞాపకాలను, సంస్కృతిని మోస్తాయని పరిశోధకులు గుర్తుచేశారు




## హరిబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూలై 28, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట మండలం మసాయిపేట గ్రామానికి చెందిన కళ్లెం హరిబాబు అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, హరిబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. తదనంతరం యాదగిరిగుట్ట మండలం ఎస్సి కాలానికి చెందిన గుడ్ల శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అభిజీత్ దీప్కేకు క్యూ కట్టిన పెళ్లి సంబంధాలు!

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థుల పక్షాన నిలిచి, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు దారితీసిన పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబ సభ్యులు ఇటీవల మీడియాతో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకవైపు తమ 30 ఏళ్ల కుమారుడికి పెళ్లి సంబంధాలు వెల్లువెత్తుతుండగా, మరోవైపు నిరసనల సమయంలో తాము తీవ్రమైన బెదిరింపులను ఎదుర్కొన్నామని వారు గుర్తుచేసుకున్నారు.అభిజీత్ తల్లి అనితా దీప్కే మాట్లాడుతూ, సీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు ప్రారంభం కాకముందు నుంచే తమ కుమారుడికి వివాహ సంబంధాలు వస్తున్నాయని, అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరి నాటికి అతడికి వివాహం చేయాలని తాము ఆశిస్తున్నామని, అయితే తుది నిర్ణయం అభిజీత్‌దేనని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయమై ఇప్పటికే తమ కుమారుడితో చర్చించినట్లు పేర్కొన్నారు.సీజేపీ స్థాపన గురించి అభిజీత్ ప్రకటించిన తర్వాత తమకు బెదిరింపు కాల్స్ వచ్చాయని, తత్ఫలితంగా దాదాపు రెండు వారాల పాటు అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అభిజీత్ బోస్టన్‌లో ఉన్నందున, భారత్‌లో నివసిస్తున్న తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుంటామని కొందరు హెచ్చరించడంతో, సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని అభిజీత్ తమకు సూచించాడని తెలిపారు. దీంతో ఛత్రపతి శంభాజీనగర్‌లోని తమ నివాసాన్ని వదిలి, కొంకణ్‌లోని బంధువుల ఇంట్లో తలదాచుకున్నట్లు అనితా దీప్కే వివరించారు.నిరసనల సమయంలో అభిజీత్‌పై కొందరు దాడి చేసి, చెంపపై కొట్టి, సిరా చల్లిన ఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. అటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని తన కుమారుడు తమకు ధైర్యం చెప్పాడని ఆమె గుర్తుచేసుకున్నారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.